


వివరాలు మెయిన్‌లో

యువత, నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 01 ఆగస్టు, 2026 | పేజీలు :6

# వ్యవసాయ రంగానికి పెద్దపీట

## చండూరులో హాకా రైతు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

## రైతులు హాకా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/చండూరు: చండూరు పట్టణంలో హాకా రైతు కేంద్రాన్ని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,చండూరు మున్సిపాలిటీ చైర్మన్ కోడి శ్రీనివాసులు తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా హాకా రైతు కేంద్రాన్ని చండూరులో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు ,వ్యవసాయ అవసరమైన ఉత్పత్తులు సకాలంలో అందుబాటులో ఉంచడం ఎంతో ముఖ్యమన్నారు. చండూరు పరసర ప్రాంత రైతులు హాకా సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను హాకా సెంటర్ నిర్వాహకులు జాల వెంకటేశం రాధిక దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , మండల వ్యవసాయ అధికారి మల్లేశం , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ,చండూరు ఏఎంసి డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య , సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , కౌన్సిలర్లు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు , చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్ , పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న ,యాదవ్ , కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు మల్లేశం , సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు పాల్గొన్నారు.




## పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో నిరుద్యోగులకు అన్యాయం

### ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్

**ప్రజాక్షం/ఆత్మకూర్ (యం)** : అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆత్మకూర్ మండల నిర్మాణ మహాసభ అల్లంశెట్టి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్‌లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్, కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు, యువజన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి అంజద్, ఉపాధ్యక్షులుగా భాష బోయిన నరేందర్, ప్రధాన కార్యదర్శిగా అల్లంశెట్టి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా శ్రీరామోజు నవీన్, తాళ్లపల్లి కోశాధికారిగా మర్రిపల్లి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నహీం, సిపిఐ పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య పాల్గొన్నారు.

# కంకర రోడ్డుతో కష్టాలు

## నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

## ఏళ్లుగా నత్తనడకన నాంపల్లి-కొండమల్లేపల్లి రోడ్డు పనులు

**ప్రజాపక్షం/నాంపల్లి:** నాంపల్లి నుండి కొండమల్లేపల్లి వరకు ప్రధాన రహదారి నిర్మాణ పనులు అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ బేఖాతరుతనానికి సజీవ సాక్ష్యంగా మారాయి.రోడ్డుపై కంకర పోసి రెండేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు అల్లాడిపోతుంటే, సంబంధిత అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రెండు సంవత్సరాల క్రితం ఈ రహదారి విస్తరణ, మరమ్మతుల కోసం కాంట్రాక్టర్ కంకర రోడ్డు వేశారు. అంతే... ఆ తర్వాత రోడ్డు పనులను గాలికి వదిలేశారు. కనీసం తారు వేయడం గానీ,బీటీ రోడ్డు పూర్తి చేయడం గానీ జరగలేదు.ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డురోడ్డుపై పెద్ద పెద్ద కంకర రాళ్లు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి.ఇప్పటివరకు పదుల సంఖ్యలో వాహనదారులు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము,బురదతో ఇబ్బందులుకంకర రోడ్డుపై వాహనాలు వెళ్తున్నప్పుడు భారీగా దుమ్ము రేగుతుండటంతో పక్కనే ఉన్న షాపుల యజమానులు,స్థానికులు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.వర్షం వస్తే బురద,ఎండ కొడితే దుమ్ముతో నడవడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే తప్ప ప్రభుత్వం , కాంట్రాక్టర్లు కళ్లు తెరవరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలిఅధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై కఠిన



చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్ట్‌ను రద్దు చేసి, వెంటనే నూతన రహదారి పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఒరియంటేషన్ శిక్షణలో కౌన్సిలర్లు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులుగా నిర్వహించాల్సిన పాత్ర బాధ్యతలు, ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ పాలనలో వారి భాగస్వామ్యం, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో అనుసరించాల్సిన విధానాలు తదితర అంశాలపై నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పించారు. అన్ని వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 39వ వార్డుకు చెందిన బాణాల రాము భారతి దంపతుల కుమారుడు దర్శన్ ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో గిన్నిస్ బుక్ రికార్డుపొందారు. మెరుగైన శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి దర్శన్‌కు 10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెండువేల జరిమానా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** పట్టణంలోని ఏపూరు బస్టాండ్ వద్ద గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ముందు గల చెట్టును నరికివేసినందుకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి అదేశానుసారం ఇంటి యాజమాని వేణుగోపాల్‌కు రెండువేల రూపాయల జరిమాన విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, వార్డు అధికారి రాజేశ్వరి, బిఎల్ కలెక్టర్ నవీన్, జాకబ్, కనుకు రమేష్, జవాన్, మల్లేష్ పాల్గొన్నారు.

## కంపచెట్ల తొలగింపు

**ప్రజాపక్షం/అర్వపల్లి:** మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అవాసగ్రామాలకు వెళ్లే రోడ్డు వెంబడి ఉన్న కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదుకిలోమీటర్ల మేర రోడ్ల వెంట ఉన్న కంపచెట్లను తొలగిస్తూ రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసి చదును చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు, గంట రవి, తవిటి సైదులు, ముడావత్ తనేష్, తవిటి నాగరాజు, వనం భాస్కర్, బంటు నరేష్, జులూరి నరేష్, సురేష్ పాల్గొన్నారు.



## పోలీస్ శాఖలో సేవలు అందించడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న షేక్ దస్తగిర్ ఉద్యోగ విరమణలో ఆయన పాల్గొని దస్తగిర్ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులందరితో సుఖ సంతోషాలతో గడపాలని, ప్రజా సేవలో పాల్గొన్నాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనేది వయసుకే కాని మనసుకు కాదని, నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు మాట్లాడుతూ విధులలో అంకిత భావంతో, బాధ్యతతో పనిచేసే వారిని, కష్టపడే తత్వం కలవారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్‌రెడ్డి, ఎవో మంజుభార్గవి, డిఎస్‌పి నర్సింహచారి, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్‌ఐ రామచందర్‌గౌడ్, ఆర్‌ఐ ప్రవీన్‌కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఎస్‌ఐ సాయిరాం, రిటైర్డ్ పోలీస్ సంఘం నాయకులు కృష్ణారెడ్డి, అబ్దుల్లా, పోలీస్ సంఘ సభ్యులు వెంకన్న, అంజన్‌రెడ్డి, నర్సింహారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 10న ఎఫ్‌టిఏకి వ్యతిరేకంగా భారీ ధర్నా, నిరసనలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఈనెల 10న ఎఫ్‌టిఎకు వ్యతిరేకంగా భారీ ధర్నాలు, నిరసనలు చేపట్టనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవడం, పంటలకు స్వామినాథన్ కమిషన్ ప్రకారం మద్దతు ధర కల్పించాలని, సమగ్ర రుణమాఫీ, ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం, విద్యుత్ ప్రైవేటీకరణ రద్దు, నాలుగు లేబర్‌కోడ్ చట్టాల రద్దు, కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమాలు, నిరసన ప్రదర్శనలతో ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊదర వెంకన్న, జొన్నలగడ్డ రామనర్సయ్య, వెంకన్న, జొన్నలగడ్డ మూజయ్య, పగడాల కృష్ణయ్య, కీసర వెంకయ్య, జొన్నలగడ్డ వెంకట నర్సయ్య, కీసర గోపయ్య పాల్గొన్నారు.

## శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేళ్లచెరువులోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా, శాస్త్రోతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అలాగే సకాలంలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ఆలయ అర్చకులు స్వామివారికి ఘనంగా అన్నాభిషేకం నిర్వహించారు. దీంతో పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో మహా అమవాస్య పూర్వక రుద్రాభిషేకమును పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు ఓంప్రకాశ్, కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాకునూరి భాస్కర్‌రెడ్డి, ఈవోలు నాగేళ్ల శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, ఎంపి లక్ష్మణరావు, కొండారెడ్డి, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, , స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

### బాధితురాలికి రూ.4లక్షల ఎల్‌ఓసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు.అంతుచిక్కని వ్యాధితో బాదపడుతున్న విద్యార్ధిని వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుండి ఎల్‌ఓసి మంజూరు చేయించారు. మండలంలోని జైకేసారం గ్రామానికి చెందిన యారా ప్రియాంక కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిపార్సుతో మంజూరైన ఎల్‌ఓసి రూ.4లక్షల చెక్కును శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.జైకేసారం గ్రామానికి చెందిన యారా రాధిక కు నలుగురు పిల్లలు కాగా ప్రియాంక పెద్దకూతురు.ఇంటర్ చదువుతున్న ప్రియాంక గత కొన్ని సంవత్సరాలుగా అంతుచిక్కని వ్యాధితో బాదపడుతుంది.ప్రతి పదిహేను రోజులకు ఒక ఇంజక్షన్ ధర రూ.35వేల ఖర్చు అవుతుండడంతో ఆర్ధికంగా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కోర్సూరి సైదులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి విషయాన్ని తెలిపారు.స్పందించిన రాజగోపాల్ రెడ్డి ఇప్పటి వరకు మూడు ఎల్‌ఓసిలు రూ.11లక్షల ప్రభుత్వం నుండి మంజూరి చేయించి ప్రియాంక ఆరోగ్యాన్ని బాగు చేయడానికి సహకారం అందిస్తున్నారని మాజీ సర్పంచ్ సైదులు తెలిపారు.నాలుగవ ఎల్‌ఓసిగా రూ.4లక్షలు మంజూరు చేయిండం పట్ల కాంగ్రెస్ నాయకులు,ప్రియాంక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరిగే రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్,వార్డు సభ్యులు ఢిల్లీ లింగారెడ్డి,పోలోజు మణికంఠ,తాటి అమర్,నిమ్మల నాగరాజు,మైలారం రాజు,పొట్ట సందీప్,రాఘవేంద్ర,గంగాధర్,ఆశోక్ తదితరులు పాల్గోన్నారు.



## రాజ్యాంగం హక్కులను తెలుసుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పౌరులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్య ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందుతాయని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డులో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఆ హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయ వ్యవస్థ ద్వారా రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్ రావు, కౌన్సిలర్ మోదాల కామేశ్వరి సైదులు, కమిషనర్ సతీష్, ఎస్‌ఐ హనుమనాయక్ పాల్గొన్నారు.

## 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరోను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 10న జరిగే జైల్ బరోను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి విబిజి రామ్‌జీ పేరుతో కొత్త బిల్లు తీసుకవచ్చిందని ఈ బిల్లు వ్యవసాయ కార్మికులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, పులుసు సత్యం, హుస్సేన్, జంపాల స్వరాజ్యం, సిరికొండ శ్రీను, సొంపంగు జానయ్య, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. గ్రామ సర్పంచ్ దున్న శ్రీను ద్వారా తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు మండల ప్రజల సమస్యను ఆర్ధం చేసుకుని బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించడం పట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీలో ప్రయాణించడం సురక్షితమని అన్నారు. కోదాడ నుండి నడిగూడెం మీదుగా మోతె మండలం వరకు ఈ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుత్కూరి వెంకటరెడ్డి, వేల్పుర సోమయ్య, కంభంపాటి సరిత చైతన్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు, చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు విజయరామారావు, పుట్ట చంద్రయ్య పాల్గొన్నారు.

## పే స్కేల్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** విబిజి రామ్‌జీ ఉద్యోగులకు ఫే స్కేల్ అమలు చేయాలని విబిజి రామ్‌జీ జాక్ సూర్యాపేట జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విబిజి రామ్‌జీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు వేతన శ్రేణి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, విబిజిరామ్‌జీ ఉద్యోగులు శుక్రవారం నుంచి ఫెన్‌డౌన్, షట్ డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విబిజిరామ్‌జీ నాయకులు మౌనిక, ఆశరాణి, వెంకన్న, ఉమా శంకర్, రఫీ, సతీష్, శివ శంకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.



## ప్రతీ గ్రామంలో సిసి కెమెరాలు

**ప్రజాపక్షం/భువనగిరి** : యాదాద్రి భువనగిరి జిల్లా కూనూరు గ్రామ సర్పంచ్ పాశం శివానంద్ సొంత నిధులతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రూరల్ సిఐ చంద్రబాబు,ఎస్సై అనిల్ కుమార్ పరిశీలించారు. నేరాల నియంత్రణ, విచారణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయి అని, అన్ని గ్రామాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా దోషులు తప్పించుకోవడం అసాధ్యం అని అన్నారు. దోపిడి లాంటి నేరాలు అరికట్టేందుకు, వారిని పట్టుకోవడానికి అత్యంత కీలకంగా సీసీ కెమెరాలు మారాయి అన్నారు. గ్రామంలో సర్పంచ్ శివానంద్ తీసుకున్న చొరవ అన్ని గ్రామాల వారు తీసుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన ఎస్సై జగన్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి పిఎస్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జే.జగన్ శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న శాంతి భద్రతల పరిరక్షణ మాదకద్రవ్యాల నియంత్రణ ట్రాఫిక్ ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర అంశాల పట్ల ఆయనతో చర్చించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువయ్యి ఫిర్యాదుల సత్వర పరిష్కారాలకై విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే ఎస్సైతో సూచించినట్లు తెలిపారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాల కోసం పోరాడుతాం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాల కోసం పోరాడుతామని బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మానుండెల్లో పదిలంగా దాచుకుంటామని అన్నారు. ఆయన అశయాల కోసం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లెపంగు నాగరాజు, పంగ శ్రీనివాస్, లావుడ్యా శ్రీను నాయక్, రామ్ సైదులు, తక్కెళ్ల నాగార్జున ఆరె శ్రీకాంత్, ఇంజమూరి శంకర్, గౌతమ్ పాల్గొన్నారు.




## ఆగస్టు 1న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా,ఓటరు జాబితాలో చనిపోయిన,శాశ్వతంగా చిరునామా మారిన,ఆబ్సెంట్ ఓటర్ల విషయంలో ఆగస్టు 1,2 తేదీలలో బిఎల్ఓ స్థాయిలో నిర్వహించే సమావేశానికి బిఎల్ఎలు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఆగస్టు 1న ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1812 పోలింగ్ కేంద్రాలు ఉండగా,30 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు,8 పోలింగ్ కేంద్రాల పేరు మార్పు,42 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కు ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## రూ.8 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుదుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు నల్లగొండలోని ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా దుదుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేసి జీవో నెంబర్ 9 ని వెంటనే రద్దు చేసి పాత విధానం ప్రకారమే ఫీజులు మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం ప్రకారం అన్ని కళాశాల కోర్సులతో సహా అన్ని ఇంజనీరింగ్ ఫార్మసీ తదితర కోర్సులు పూర్తి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల సైదులు, బక్కతట్ల వెంకన్న యాదవ్,దుగ్గిరాల లక్ష్మీనారాయణ,సతీష్ యాదవ్ ,వీరమల్లు నాగరాజు గౌడ్,అందం తిరుపతయ్య,రాపోలు సత్యనారాయణ,బొజ్జ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటెంట్ల మీద అవగాహన పెంచుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : పేటెంట్ల మీద అవగాహన పెంచుకొని అధ్యాపకులు, విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు చేయాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ సముద్రాల ఉపేందర్ సూచించారు.శుక్రవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం విభాగ ఆధ్వర్యంలో తొలి పేటెంట్ డేను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1790 జూలై 31న అమెరికాలో సామ్యూల్ హ్యాప్కిన్స్ పొటాష్ తయారు చేసినందుకు తొలి పేటెంట్ దక్కిందని అన్నారు. ఈ తొలి పేటెంట్ పైన ఆనాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ స్వయంగా సంతకం చేశారని గుర్తు చేశారు. రసాయన శాస్త్రం విభాగం అధ్యక్షులు ప్రొఫసర్ అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ పొటాష్ కనుక్కోవడం అనేది పారిశ్రామిక రసాయన శాస్త్ర చరిత్రలో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్,అధ్యాపకులు డాక్టర్ అనిల్ బొజ్జ,డాక్టర్ అనిల్ అబ్రహం తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్పుపై నిరసన

**ప్రజాపక్షం/నకిరేకల్** : గతంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ ప్రకారమే శంషాబాద్ వయా నకిరేకల్ టూ అమరావతి మార్గంలో బుల్లెట్ ట్రైన్‌ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నకిరేకల్‌లో ఎన్‌హెచ్65 సమాంతర బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సాధన సమితి కన్వీనర్ ఎర్ర శంభులింగారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రతిపాదించిన మార్గంలోనే బుల్లెట్ ట్రైన్‌ను నిర్మించాలని కోరారు. అలైన్మెంట్‌లో మార్పులు చేస్తే ఈ ప్రాంత ప్రజలు, వ్యాపార వర్గాలకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో గజ్జి రవి,వంటేపాక వెంకటేశ్వర్లు,బొమ్మకంటి కొమరయ్య, బొల్లికొండ లింగయ్య,యాతాకుల అంజయ్య,చెరుకు వెంకటాద్రి,పలసగిరి,ఎల్లపు రెడ్డి పాల్గొన్నారు.




## కానిస్టేబుల్‌కు సన్మానం

**ప్రజాపక్షం/నాంపల్లి** : పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించి నాంపల్లి నుండి మిర్యాలగూడెం బదిలీపై వెళ్తున్న నాగేశ్వర్ కానిస్టేబుల్ ను పోలీస్ సిబ్బంది,అధికారులు గురువారం ఘనంగా సత్కరించారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ కే లింగారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో కానిస్టేబుల్ నాగేశ్వర్ చూపిన అంకితభావం,క్రమశిక్షణ, ప్రజలతో మెలగిన తీరు ఎంతో అభినందనీయమని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన అందించిన సేవలు మరువలేనివని, కొత్తగా వెళ్తున్న ప్రాంతంలో కూడా ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.






## సిడబ్ల్యుఎస్ బెస్ట్ క్యాడెట్ స్కాలర్‌షిప్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆరమ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, భువనగిరి కళాశాలకు చెందిన ముగ్గురు ఎన్సీసీ క్యాడెట్లు ప్రతిష్ఠాత్మక క్యాడెట్ వెల్ఫేర్ సొసైటీ బెస్ట్ క్యాడెట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు దేశ్ ముఖి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్యాడెట్లు సీనియర్ అండర్ ఆఫీసర్ పాల్తోత్ సోని సార్జెంట్ వేముల బిందు లాన్స్ కార్పొరల్ రాంపాగరం రవళిగా పేర్కొన్నారు. ప్రతి క్యాడెట్కు రూ.6,000 నగదు స్కాలర్షిప్ పొందినట్లుగా చెప్పారు. ఎన్సీసీలో అత్యుత్తమ ప్రతిభ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా భావం, శిక్షణలో విశేష ప్రతిభ కనబరిచిన క్యాడెట్లను ప్రతి సంవత్సరం ఈసిడబ్ల్యుఎస్ బెస్ట్ క్యాడెట్ స్కాలర్షిప్ కు ఎంపిక చేస్తారన్నారు. ఎన్సీసీ ఆదర్శమైన 'ఐక్యత క్రమశిక్షణ స్ఫూర్తిని ఆచరిస్తూ ఆదర్శంగా నిలిచిన క్యాడెట్లకు ఈ గౌరవం దక్కుతుందని వివరాలు వెల్లడించారు.

## పుస్తక పఠనం అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తకమే హస్తభూషణమని మన పెద్దలు అన్నారని, విద్యార్థి చేతికి పుస్తకమే సౌందర్యమని,అలాంటి పుస్తకాలతో విద్యార్థులు స్నేహం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశరాజుపల్లి ప్రధానోపాధ్యాయులు నలపరాజు జయరాములు అన్నారు. కవి, రచయిత పెరుమాళ్ళ ఆనంద్ తాను రాసిన పుస్తకాలను.వట్టిమర్తి విద్యార్థులు రాసిన యాత్రా స్మృతుల పుస్తకం రెక్క విప్పిన బాల్యం పుస్తకం, కథల పుస్తకం జర్నీమరికొన్ని విలువైన సాహిత్య గ్రంథాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సులోచన,సతీష్ కుమార్, యం. నాగరాజు, శ్రీనివాస రెడ్డి,సౌజన్య,ఉమామహేశ్వరి,సంధ్యారాణి, పి.విజయ్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**ప్రజాపక్షం/నందికొండ:** బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లో బాలింతల ప్రసవ శస్త్రచికిత్సలకు ఉపయోగించే పరికరాలను సక్రమంగా స్టెరిలైజ్ చేయకుండా వినియోగించారనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత వైద్య సిబ్బందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.ఈ సస్పెన్షన్‌ను నిరసిస్తూ నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి వైద్య, నర్సింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం సంఘీభావ నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ అనిత రాణి,డాక్టర్ కోట్య నాయక్,డాక్టర్ చక్రవర్తి,డాక్టర్ జయంత్,డాక్టర్ రవి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,నర్సింగ్ సూపరింటెండెంట్ పాలిన,హెడ్ నర్సులు, ఫార్మసిస్టులు,నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు తప్పనిసరి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని చౌటుప్పల్ ఎంపిడిఓ కె.శ్రీలత అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో,వాటర్‌ఫిల్టర్ వద్ద ఇంకుడు గుంత పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సంరక్షణ,వర్షపు నీరు నిల్వ చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జలసిరి పథకంలో ఇంకుడు గుంతలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్,ఉప సర్పంచ్ వల్లందాసు మహేష్,పంచాయతీ కార్యదర్శి పాండు,వార్డు సభ్యులు దొడ్డ అండాలుశెట్టయ్య, అనుష,వెంకటేశం, రేణుక,లక్ష్మీ , నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిగిలింది 3 శాతమే

**ప్రజాపక్షం/నాంపల్లి** :మండల వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కోసం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ ఇప్పటివరకు 97 శాతం పూర్తయింది మిగిలింది 3శాతమే అని తహసిల్దార్ గూగులోతు దేవ సింగ్ పేర్కొన్నారు.మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ వంద పూర్తవుతుందని అన్నారు.సర్ ప్రక్రియ ఆగస్టు 03న తుది గడువు అన్నారు. పూర్తయిన ఓటర్ల ఫారాలను మీ దగ్గరలోని బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు.ఈ కేవైసీ చేయించుకోవడానికి ఆగస్టు 31 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోరింటాకు పండుగ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలోని శ్రీగుండాలమ్మ ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని మహిళ భక్తులు గోరింటాకు పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించార. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి గోరింటాకు సమర్పించి మహిళలు పరస్పరం గోరింటాకు పెట్టుకుంటూ మంగళహారతులు ఇచ్చారు. భక్తీ గీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పుష్ప, స్వప్న, మాధవి, అరుణ, సరిత పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని చేనేత సహకారం సంఘం అధ్యక్షులు బడుగు మోహన్‌బాబు,వనం సుదర్శన్,తాటి రవీందర్,చెరుకు మార్కొండయ్య,మిర్యాల ఉపేందర్‌లు అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ టైఅండ్‌డై సభ్యులు వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేతి నిండ పని కల్పించేలా ప్రయత్నం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టైఅండ్‌డై అధ్యక్షులు దోర్నాల కొండల్‌రావు,గౌరవ అధ్యక్షులు దశరథ,కార్యదర్శి చెరుకు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ భవనంలో 32వ సామూహిక జన్మదిన వేడుకలను కందాల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు పొందుతున్న వారికి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏ నరసింహారెడ్డి,చంద్రమౌళి, గింజల నరసింహారెడ్డి,పోతుల రామచంద్రయ్య, ఉత్తరమ్మ,పోతుల వెంకటనారాయణ,రాంరెడ్డి, వెంకటేశం, వెంకటయ్య పాల్గొన్నారు.



## రూ.10 వేల కోట్ల బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, విద్యార్థులను పట్టించుకోని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ఉన్నాయని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయిత గోని జనార్దన్ గౌడ్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాశాలల బహిష్కరణ,ర్యాలీ,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు,కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 8,9 లను రద్దు చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి చట్టం చేసి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కౌన్సిలింగ్ విధానంపై ప్రభుత్వం నుండి స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని పేర్కొన్నారు.14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మరో 10 వేల కోట్లు అప్పు తెచ్చినా అభ్యంతరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్ణాటక యాదగిరి,రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజ సతీష్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రాజు యాదవ్,యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనంత నాగరాజు గౌడ్,విద్యార్థి నాయకులు కొంపల్లి రామన్న గౌడ్,పొగాకు రవికుమార్ యాదవ్,మల్లబోయిన తరుణ్ కుమార్ యాదవ్, గడగోజు విజయాచారి, నాగేష్ పాల్గొన్నారు.

## స్మశానవాటికలో రెండు ప్రత్యేక గృహాల నిర్మాణం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అద్దె ఇళ్లలో నివాసముంటూ కుటుంబ సభ్యుల మరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం పట్టణంలోని హిందూ స్మశానవాటికలో ప్రత్యేకంగా రెండు గృహాలను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. స్థానిక రైస్ మిల్లర్ల సహకారంతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు శుక్రవారం హిందూ స్మశానవాటికను సందర్శించిన సందర్భంలో తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే వారి ఇళ్లలో ఎవరైనా చనిపోతే, భవన యజమానులు మృతదేహాలను ఇంట్లోకి అనుమతించకపోవడంతో కుటుంబ సభ్యులు రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్న పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా స్మశానవాటిక ఆవరణలోనే సకల సౌకర్యాలతో కూడిన రెండు గృహాలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ భవనాలు అందుబాటులోకి వస్తే అంతిమ సంస్కారాలు పూర్తయ్యే వరకు బంధువులు వేచి ఉండటానికి, ప్రాథమిక అవసరాలు తీర్చుకోవడానికి వీలుంటుందని తెలిపారు. స్థానిక రైస్ మిల్లర్ల భాగస్వామ్యంతో ఈ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటికలో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను వెంటనే తొలగించి, ఆవరణను నిరంతరం శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. స్మశాన వాటికను అన్ని రకాల వసతులతో వైకుంఠధామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## రైతుల కరెంటు సమస్యలపై సబ్ స్టేషన్ ముట్టడి



**ప్రజాపక్షం/తిప్పర్తి:** రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని తిప్పర్తి సబ్ స్టేషన్‌ను రైతుల కరెంటు సమస్యలపై రైతులు,బిజెపి శ్రేణులతో కలిసి ముట్టడించారు.ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఆపరేటర్‌ను కరెంటు కోతలు,మినిట్స్ గురించి వివరాలు అడిగారు. కరెంటు మినిట్స్ బుక్ ఇవ్వమని కోరగా పై అధికారుల అనుమతి లేనిదే ఇవ్వరాదని చెప్పడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి రైతులపై చిత్తశుద్ధి ఉంటే నిరంతరం, ఎలాంటి కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం స్మశాన వాటికను పరిశీలించి హిందూ స్మశాన వాటికలను అవమానిస్తున్నారని ఆరోపించారు.స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డే శ్రీనివాస్ రెడ్డి, కొండూరు శ్రీనివాస్,గంగాధర్, దేశోజి శివశంకర్,దుప్పలపల్లి గణేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బిసి విద్యార్థి సంఘం ధర్నా




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** 8500కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్‌చారిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అలాంటి రాష్ట్రంలో ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం దురదృష్టకరమన్నారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జనసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్, టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మడేపల్లి సాయి తేజ, యశ్వంత్, మనోజ్, ఉమేష్, చింటు రమ్య, లక్ష్మి , ప్రణవి, నరేష్, సతీష్, శశీప్రీతం పాల్గొన్నారు.



## బిసిలంతా బెంగళూరుకు తరలిరావాలి

**ప్రజాపక్షం/నకిరేకల్** : ఈనెల7న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయడానికి తెలంగాణ నుంచి బీసీ ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు,యువత,విద్యార్థులు,మహిళలు,ఉద్యోగులు, బీసీ బంధువులంతా భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పిలుపునిచ్చారు.శుక్రవారం నకిరేకల్‌లో అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన నివాసంలో విడుదల చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి వెంకటేశ్వర్లు,జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుగుడు రవి యాదవ్,నియోజకవర్గ అధ్యక్షుడు సకినాల రవి,గీతా పారిశ్రామిక ఆర్థిక సంక్షేమ సంఘం మాజీ డైరెక్టర్ జానయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించి పిఆర్‌సి, డిఏలు వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు 01వ తేదిన ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు. ధర్నా కార్యక్రమం పోస్టర్‌ను ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో తపస్ కొండమల్లేపల్లి మండల శాఖ అధ్యక్షుడు కొమిరే సైదులు, కార్యదర్శి బొమ్ము రవి, జిల్లా కార్యదర్శి బద్దెల అంజయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పరమేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 68,900 మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలో 68,900 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 6,750 మొక్కలు నాటినట్లు ఎంపీడీవో ఎం. శేషగిరి శర్మ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ వాసం మంగమ్మ, వార్డు సభ్యులతో కలిసి ఎంపీడీవో శేషగిరి శర్మ, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో సూర్యనాయక్, ఈసీ ఎం. కళావతి, టీఏ రేణుక మొక్కలు నాటారు. ఎంపీడీవో మాట్లాడుతూ, మండలంలో వర్షాలు సక్రమంగా కురవని కారణంగా విస్తృతంగా మొక్కలు నాటలేదని అన్నారు. వర్షాలు పడగానే మొక్కలు నాటే పనులు చేపడతామని తెలిపారు.

## బోనాలకు ఏర్పాట్లు షూరు



**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ పట్టణంలో ఆగస్టు 2న జరగనున్న శ్రీ స్వయంభు కాళికా మాత ఆషాఢ మాస బోనాల పండుగ ఏర్పాట్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కాళికామాత ఆలయంలో మామిడి తోరణాలు కట్టి, బోనాల ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ కుమార్, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గర్రె మురళీమోహన్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ సహజం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నందు విద్యుత్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పిల్లి ఎల్లయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా వీడ్కోలు, సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మోత్కూర్ ఏఈ బాలునాయక్ మాట్లాడుతూ గడిచిన 26 సంవత్సరాల విద్యుత్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ జీవితంలో ఎటువంటి మచ్చలేకుండా నిరాడంబరంగా విధులు నిర్వహించిన ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ నర్సింహులు, సినియర్ ఉద్యోగులు, నర్సయ్య, అంజయ్య, శేఖర్, శివ, శంకర్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## అభినందన సన్మాన కార్యక్రమం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కళాశికం ఉపేందర్‌రావు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దేవనబోయిన అయిలయ్య, పిఆర్‌టియూటిఎస్ మండల అధ్యక్షులు రాజు, పిఆర్‌టియూ మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు, రామకృష్ణ, మండల కార్యదర్శి రవి, భాగ్యలక్ష్మీ, పిఆర్‌టియూ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య ఝున్ని రాణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పి లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/హాలియా:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అనుముల మండలం అలీ నగర్ కు చెందిన రావిళ్ళ శ్రీదేవి కుటుంబానికి అనుముల మండల కమ్మ సేవా సమితి ఆర్థిక చేయూత ఇచ్చింది.శుక్రవారం శ్రీదేవి కుటుంబానికి కమ్మ సేవా సమితి వారు రూ.87,500 నగదు అందజేశారు. ఈసందర్భంగా కమ్మ సేవా సమితి అధ్యక్షులు రావిళ్ళ చెన్నయ్య మాట్లాడుతూ శ్రీదేవి కుటుంబం వైద్య ఖర్చులు నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సభ్యులు పేలపూడి బాలకృష్ణ, విరిగినేని బబ్బి,నారాయణరావు,జంపాల అనంతయ్య,శివకోటి వీర్రాజు,చౌదరి శీను, కోటపాటి మధుబాబు,రిమ్మలపూడి రామకృష్ణ,జంపాల దుర్గారావు,బిక్కిని వెంకట్రావు,నర్సింగ్ వెంగళరావు, చెరుకూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 6,7,8 తరగతుల ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 2026/27 విద్యా సంవత్సరానికి గాను 6వ, 7వ, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జనంపల్లిలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనోఫైడ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జత చేయాలని సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఆగస్టు 5వ తేదీ (బుధవారం) ఉదయం 10 గంటలకు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.నాగమ్మ విజ్ఞప్తి చేశారు.

# మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యం



**ప్రజాపక్షం/దేవరకొండ;** గ్రామీణ ప్రాంతాలలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యమని డిఆర్‌డివో పిడి శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి రైతు వేదికలో నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల ఏపిఎం, సిసి, వివోఎల సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. స్వయం సహాయ సంఘాలు, గ్రామ సంఘాల రికార్డులను, లెక్కలను ప్రతి నెల అత్యంత పారదర్శకంగా, స్పష్టంగా నమోదు చేయాలన్నారు. సంఘాల సభ్యులు తీసుకునన రుణాల రికవరీ, బ్యాంక్ లింకేజీల చెల్లింపులు సకాలంలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ పోర్టల్‌లో డేటా ఎంట్రీ సంఘాల ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నిర్దేశించిన వార్షిక, మాసాల వారి లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. సభ్యులు ఆర్థికంగా ఎదిగే విధంగా అడుగులు వేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈసమావేశంలో అడిషనల్ డిఆర్‌డివో శ్రవణ్, శ్రీనిధి, ఆర్ఎం శ్రీలేఖ, డిపిఎంలు రామలింగయ్య, మోహన్‌రెడ్డి, వీరయ్య, శ్రీవివాస్, వివిధ మండలాల మండల సమాఖ్య ఏపిఎంలు, సిసిలు, గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం మెరుగు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో గత నాలుగు రోజులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ మల్లేశం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కమీషనర్ మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పనులు చేపడుతున్నామని ,పరిసరాలను ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం వైపు అడుగులు వేస్తున్నామని అన్నారు. రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనకు మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమానికి ఇంకా మూడురోజుల గడువు మాత్రమే మిగిలిఉన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బిఎల్ఏలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతిఓటరు వివరాలను పరిశీలించాలని సూచించారు. అవసరమైన పత్రాలను సేకరించి గడువు ముగిసేలోపు సంబంధిత బిఎల్‌వోలకు అందించి సహకరించాలని కోరారు. కొత్త ఓటరు నమోదులు, పేర్లలో మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు వంటి అన్ని ప్రక్రియలను గడువు ముగిసేలోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితాలోమిస్ కాకుండా చూసి, ఓటర్ సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## పౌష్టికాహారం అందించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా నాణ్యమైన,పౌష్టికాహారాన్ని అందించాలని నకిరేకల్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.శుక్రవారం పట్టణంలోని ఎస్‌సిబాలుర పాఠశాల,కళాశాల,గురుకుల కళాశాల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని వార్డెన్లకు సూచించారు. హాజరు పట్టికలు, సరుకుల నిల్వ రికార్డులను పరిశీలించిన ఆయన భోజనశాలలు,వంటగదుల్లో పారిశుధ్య ప్రమాణాలను తనిఖీ చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, వంట తయారీలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల్లో వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శం

**ప్రజాపక్షం/దేవరకొండ;** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందుతున్న చేరిపల్లి శ్రీనివాసులు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఎంఎల్ఏ బాలునాయక్ పాల్గొని శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు వృత్తి ఉద్యోగం మాత్రమే కాకుండా భావితరాలను నిర్మించే బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బాలరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమలు చేస్తున్న అమృత్ స్కీమ్ 2.0 పనుల్లో భాగంగా హౌసింగ్ బోర్డు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మి రెడ్డి పరిశీలించారు. శుక్రవారం చేపట్టిన ఈ పరిశీలనలో నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ ప్రతినిధులకు సూచించారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించే దిశగా చేపడుతున్న అమృత్ స్కీమ్ 2.0 కీలక ప్రాజెక్టు అని, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రామ్‌జీ ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** విబిజి రామ్‌జీ ఉద్యోగుల వేతన శ్రేణి (ఫే స్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటిపిలుపు మేరకు శుక్రవారం నేరేడుచర్ల విబిజిరామ్ జీ ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు విబిజి రామ్‌జీ ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ తమకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఉద్యోగులు, ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడివో సోమసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు, విబిజి రామ్‌జీ ఉద్యోగులు పాల్గొన్నారు.

### విబిజి రామ్‌జీ ఉద్యోగులకు ఫేస్కేల్ మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** విబిజి రామ్‌జీ ఉద్యోగులకు ఫేస్కేల్ మంజూరు చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు పెన్‌డౌన్, షట్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శైలజ, టెక్నికల్ అసిస్టెంట్లు నూకల శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, ఈసి కళ్యాణ్, కంప్యూటర్ ఆపరేటర్ సునిత పాల్గొన్నారు.



## గుంతలను పూడ్చాలి

ప్రజాపక్షం/భువనగిరి : 22, 8వ వార్డు పరిధిలోని నల్ల గొండ చౌరస్తా దగ్గర, న్యూ రామ్ నగర్ వెళ్లే మలుపు వద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉందని ఆర్అండ్‌బీ డిఇఇకి వార్డు కౌన్సిలర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రోజూ స్కూల్ పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతు న్నారని చెప్పడం జరిగింది. దీనికి డిఇఇ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరి ష్కారానికి తగు చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, తాహెరా బబ్లు, నాయకులు కొల్తూరి కిషోర్ పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు అందజేత



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వేముల వీరేశం ప్రధాన అనుచరుడు నోముల విష్ణు సోద రుడు నోముల లింగస్వామి కుమారుడు నోముల అభి రామ్ జన్మదినం సందర్భంగా ఎంపీ యుపిఎస్ నీర్నంల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల విష్ణు, నోముల లింగస్వామి, నోముల కృష్ణ, ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యా యులు కాకి శ్రీనివాస రెడ్డి, విగ్నేశ్వర రాణి పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు మేలు

ప్రజాపక్షం/మోటకొండూర్ : రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచుకొని వాటిని ఎంచుకోవాలని మోటకొండూర్ మండల వ్యవసాయాధి కారి మాధవి లత అన్నారు. శుక్రవారం మండలంలోని చందేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిం చిన రైతు అవగాహన సమావేశంలో మాట్లాడారు. కంది, జొన్న, పెసర, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ప్రత్యా మ్నాయ పంటలు సాగు చేసే దిశగా రైతులు ఆసక్తి చూపా లన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శశి, ఏఈఓ మౌనిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభినందించిన ప్రిన్సిపల్

ప్రజాపక్షం /రామన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వడ్లకొండ చందు ఎన్‌సిసి పరీక్షల్లో ఏ గ్రేడ్ సాధించిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అభి నందించారు. 31 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వ ర్యంలో నిర్వహించిన సి పరీక్షల్లో వడ్లకొండ చందు ఏ గ్రేడ్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఎన్‌సిసి మంచి క్రమశిక్షణను పెంపొందిం పజేయడమే కాకుండా మంచి ఉపాధిని కలిగిస్తుందని అందువల్ల విద్యార్థులు ఎన్సిసిని సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. ఎన్సిసి అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరరా వుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచ్ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ధర్నా

ప్రజాపక్షం/చింతలపాలెం: మండల కేంద్రంలోని గుడిమల్కాపురం గ్రామంలో నూతన గ్రామ పంచా యతీ కార్యకలాపాలను ప్రారంభించకుండా అధి కారులు అడ్డుకుంటున్నారని సర్పంచ్ నర్సమ్మ శ్రీని వాసరావు, ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు ఆరోపించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా గ్రామసభ నిర్వహణను అడ్డుకున్నారని శుక్రవారం గ్రామపం చాయతీ సమావేశంలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ నర్సమ్మ శ్రీనివాసరావు మాట్లా డుతూ గ్రామ పంచాయతీ విధులకు, సర్పంచ్ అధి కారాలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని హైకోర్టు స్పష్టమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిం దని, అయినప్పటికీ అధికారులు వాటిని పట్టించు కోలేదని ఆరోపించారు. సంబంధిత ఉత్తర్వులను కలెక్టర్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు అందరికి అందించిన స్పందించలేదని తెలిపారు. డిపివో హైకోర్టు ఉత్తర్వులను తప్పుగా అర్థం చేసుకుంటూ



నూతన గ్రామ పంచాయతీ కార్యకలాపాలను నిలి పివేస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. ఈ వ్యవహా రాన్ని నిరసిస్తూ గ్రామస్తులతో కలిసి ఆందోళన చెప ట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభ మయ్యే వరకు నిరంతరం నిరసనలు కొనసాగిస్తా మని చెప్పారు. త్వరలో మండల పరిషత్ కార్యా లయం వద్ద ధర్నా, నిరసనలు చేపడతామని అన్నా రు. ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, వార్డు సభ్యులు త్రివేణి, రామమాధవి, చింతారెడ్డి చిలక రెడ్డి, గోళ్ల అంజమ్మ, పొల్లా రాంబాబు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆందోళ్ మైసమ్మ తొలి బోనం సమర్పించిన కుమ్మరులు



ప్రజాపక్షం/చౌటుప్పల్ : తెలంగాణలో ప్రాచుర్యం పొందిన యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలో జాతీయ రహదారి65 పై ఉన్న ఆందోళ్ మైసమ్మ బోనాల మహోత్సవం ఆగస్టు 1నుండి 3వ తేది వరకు జరగనున్నాయి.అందులో భాగంగా శుక్ర వారం అనావాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం తొలి బోనాన్ని కుమ్మర కులస్తులు అమ్మవారికి సమ ర్పించారు.ఈ సందర్భంగా కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్ మాట్లా డుతూ అమ్మవారి దేవాలయాల్లో తొలి బోనం సమ ర్పించే ఆచారం తెలంగాణ వ్యాప్తంగా ఉందని చెప్పారు.ఇంక కొన్ని చోట్ల ఆచారం ప్రకారం అవ కాశం కల్పించడం లేదని అన్నారు.అమ్మవారి దేవా లయాల్లో కుమ్మరులకు పూజార్లుగా అవకాశం ఇవ్వాలని కోరారు.మట్టి కుండల్లోనే బోనాలు చేసి అమ్మవారికి సమర్పించాలని భక్తులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాదూరి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్‌కుమార్,కోశాధికారి ఆంజనేయులు,మండల అధ్యక్షులు సిలువేరు శ్రీని వాస్,ప్రధాన కార్యదర్శి ముత్తయ్య,నాయకులు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్‌ను అభినందించిన ప్రిన్సిపాల్

ప్రజాపక్షం/రామన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నపేటలో భౌతిక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.జోగు చిన్నబాబు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రథమ సంవత్సరం భౌతిక శాస్త్ర పాఠ్యపుస్తక రచయితగా సేవలందించిన సంద ర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లా డుతూ డా.చిన్నబాబు కళాశాలలో అకాడమిక్ కోఆ ర్డినేటర్గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించ డంతోపాటు వివిధ విశ్వవిద్యాలయాల సిలబస్



రూపకల్పన కమిటీలలో సభ్యునిగా విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బిసి విద్యార్థి సంఘం ధర్నా

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: 8500కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్‌చారి లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం కలె క్టరేట్ కార్యాలయం ఎదుట బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యా ర్థుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అలాంటి రాష్ట్రంలో ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు విడు దల కాకపోవడం దురదృష్టకరమన్నారు. బకా యిలు చెల్లించకపోవడంతో అనేక ప్రైవేట్ కళాశా లల విద్యార్థులకు, సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతిం




టున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయి లను విడుదల చేయాలని, లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జనసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్, టిఆర్‌ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మదేపల్లి సాయితేజ, యశ్వంత్, మనోజ్, ఉమేష్, చింటు రమ్య, లక్ష్మి, ప్రణవి, నరేష్, సతీష్, శశి ప్రీతం పాల్గొన్నారు.



## బెల్టు షాపుల బంద్‌కు గ్రామపంచాయతీ తీర్మానం

ప్రజాపక్షం/రామన్నపేట : మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఆగస్టు1వ తేది నుండి జరిగే బెల్ట్ షాపుల ద్వారా మద్య పాన విక్రయం నిషేధించాలని గ్రామ పాలకవర్గం గ్రామసభ ద్వారా ప్రజలందరూ ఏకగ్రీవం చేసిన తీర్మానాన్ని రామన్నపేట సిఐకి, ఎస్సైకి మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ తీర్మానాన్ని ఎవరైనా ఉల్లంఘించినచో వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడు దుద్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్య కళా శ్రీనాథం, గాదె శంకరయ్య, కూనూర్ రమేష్, పున్న వెంకటేశం, పగడాల లక్ష్మి, మోటే స్వామి, కంకల అర్జున మల్లేశం,కట్ల భాను శ్రీ సతీష్, గాదే యాదగిరి,గుంటోజు కృష్ణమాచారి,సంగిశెట్టి మహేష్ తదిత రులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వీడ్కోలు సన్మానం

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన మొహమ్మద్ లతీఫ్‌కు స్థానిక ప్రజాప్ర



తినిధులు, నాయకులు గుజ్జవాణి కుంట తండా సర్పంచ్ గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ఘనంగా సన్మానం నిర్వహించారు. గత ఆరేదు సంవత్సరాలుగా తుర్కపల్లి మండలంలో ఏఎస్ఐ లతీఫ్ అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేల్పుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జేలపోతుల నరేందర్, వెల్పుపల్లి ఉపసర్పంచ్ ఏనుగు సిద్దులు తది తరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షిస్తేనే భవిష్యత్



ప్రజాపక్షం/చౌటుప్పల్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను కాపా డితేనే భవిష్యత్ తరాలకు పచ్చని భవిష్యత్‌ను అందించిన వాళ్ళం అవుతామని పిపల్‌పహాడ్ గ్రామ సర్పంచ్ పులనగారి నాగేశ్వరిఅ శ్విన్ గౌడ్ అన్నారు.శుక్రవారం గ్రామంలో వనమహోత్సవ కార్య క్రమం నిర్వహించారు.గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం గ్రామంలో మొక్కలను ఇంటిఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బకనగారి శ్రవణ్,పంచా యతీ కార్యదర్శి గీత,వార్డు సభ్యులు ఎర్ర సువర్ణ,ఎర్ర మహేష్,బద్దం సుధాకర్‌రెడ్డి,ఎర్ర పూజ,గట్టు మల్లేష్,మమత తదిత రులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని గోపాలపురం గ్రామపంచా యతీ వద్ద విబిజి రాం ఉపాధి హామీలో భాగంగా నర్సరీలో పెంచిన వివిధ రకాల10 రకాల పూలు, పండ్ల మొక్కలను గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలు చొప్పున నాటాలని,మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మారగోని సాయికుమార్ ఉప సర్పంచ్ కొండబోయిన శ్రీశైలం, వార్డు సభ్యులు కృష్ణ వేణి పాల్గొన్నారు.

